www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్
27.08.2024
సంపుటి:2 సంచిక:311

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక



# త్వరలో 35 వేల నౌకర్లు

## 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం

- రాష్ట్రం నుంచి అత్యధికంగా సివిల్ సర్వెంట్లు రావాలి
- చదువుకు తగ్గ నైపుణ్యాలు లేవు
- అందుకే యంగ్ ఇండియా వర్సిటీ తీసుకొచ్చాం
- 2028 ఒలంపిక్స్ లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు రావాలి
- 15 రోజుల్లో వర్సిటీలకు కొత్త చాన్స్ లర్లు
- నిరసనలు ధర్నాలు సమస్యలకు పరిష్కారం కాదు : సీఎం రేవంత్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే 35 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నట్లు ప్రకటించారు. యూపీఎస్సీ ప్రిలిమ్స్ పరీక్షలో ఉత్తీర్ణులై.. మెయిన్స్ కోసం సిద్ధమవుతోన్న తెలంగాణ అభ్యర్థులకు 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకం కింద రూ.లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన 135 మంది లబ్ధిదారులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వం ఏర్పాటైన 90 రోజుల్లోనే 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించామని అన్నారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్ఠను పెంచాలని.. రాష్ట్రం నుంచి అత్యధికంగా సివిల్ సర్వెంట్లు రావాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. మెయిన్స్‌లో పాసై ఇంటర్వ్యూకి ఎంపికైన వారికి సైతం రూ.లక్ష ఆర్థిక సాయం చేస్తామని తెలిపారు.

**జిల్లాల వారీగా..**

సీఎం రేవంత్ రెడ్డి మొత్తం

..మిగతా 2 లో

### '20 వేల మందికి శిక్షణ'

చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని సీఎం రేవంత్ అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా ప్రస్తుత విద్యా సంవత్సరంలో యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తున్నామని.. వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి శిక్షణ ఇస్తామని చెప్పారు. అలాగే, యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు అత్యధికంగా పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. 'రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసింది. 10, 15 రోజుల్లో అన్ని వర్సిటీలకు నూతన వైస్ ఛాన్సలర్లను నియమిస్తాం. వర్సిటీల్లోని అన్ని ఖాళీలను భర్తీ చేస్తాం. కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. నిరసనలు, ధర్నాలు సమస్యలకు పరిష్కారం కాదు. విద్య, ఉద్యోగ కల్పన, రైతు సంక్షేమం మా ప్రభుత్వ ప్రాధాన్యత. నిరుద్యోగుల చూపు లక్ష్యం వైపు ఉండాలి.' అని సీఎం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం పాల్గొన్నారు. కాగా, రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి సింగరేణి కాలరీస్ నిధులు సమకూరుస్తోంది.



# కవిత బెయిల్ పై నేడే విచారణ

- ఢిల్లీకి వెళ్లిన బీఆర్ఎస్ నేతలు
- బెయిల్ వస్తుందని బీఆర్ఎస్ నేతల ఆశాభావం
- దాదాపుగా 5 నెలలుగా జైల్లోనే కవిత

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరగనుంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో అరెస్టు అయిన కవిత.. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉంటున్న సంగతి తెలిసిందే. ఆమె ఇటీవలే తీవ్ర అస్వస్థతకు గురికాగా, ఢిల్లీ ఎయిమ్స్‌కు తరలించి చికిత్స అందించారు. అనంతరం తిరిగి జైలుకు తీసుకొచ్చారు. ఎమ్మెల్సీ కవిత మార్చి 15వ తేదీ నుంచి తీహార్ జైల్లో ఉంటున్నారు. కవిత తరఫున ప్రముఖ న్యాయవాది ముకుల్

..మిగతా 2 లో


## బీజేపీ జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ అభ్యర్థుల

# తొలి జాబితా విడుదల

- ఫస్ట్ లిస్ట్ లో 15 మంది అభ్యర్థులు
- లీడ్ క్యాంపెయినర్‌గా ప్రధాని నరేంద్ర మోడీ
- మూడు దశల్లో జరగనున్న ఎన్నికలు
- అక్టోబర్ 4న ఫలితాలు విడుదల

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే 15 మంది అభ్యర్థుల తొలి జాబితాను సోమవారంనాడు విడుదల చేసిన బీజేపీ. రాజ్‌పోరా నుంచి అర్షిద్ భట్, షోపియాన్ నుంచి జావేద్ అహ్మద్ ఖాద్రీ, అనంత్‌నాగ్ వెస్ట్ మహ్మద్ రఫీక్ వానీ, శ్రీగుఫ్వారాబిజ్‌బెహరా సోఫీ యూసుఫ్, రాంబన్ రాకేష్ఠాకూర్, బనిహాల్ సలీం భట్, శ్రీ మాతా వైష్ణో దేవి రోహిత్ దూబేలను



పార్టీ బరిలోకి దించింది. జేపీ నడ్డా అధ్యక్షతన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి

..మిగతా 2 లో



# 25 మంది సాయుధ మావోయిస్టులు లొంగుబాటు

- వారిలో ఇద్దరు మహిళా మావోయిస్టులు
- ఐదుగురిపై రూ.28 లక్షల రివార్డు
- లొంగిపోయిన వారికి రూ.25,000 చొప్పన ఆర్థిక సాయం
- రాయపూర్ ఎస్పీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

హింసను వీడి జనజీవన స్రవంతిలో కలవాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పిలుపునకు స్పందించి ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 25 మంది నక్సల్స్ సోమవారంనాడు లొంగిపోయారు. వీరిలో ఐదుగురిపై రూ.28 లక్షల రివార్డు కూడా ఉంది. నిషేధిత కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మవోయిస్ట్)కు చెందిన గాంగ్లూరు, భైరామ్‌గఢ్ ఏరియా కమిటీ సభ్యులుగా ఈ 25 మంది మావోయిస్టులు చురుకుగా పనిచేస్తున్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు మహిళా నక్సలైట్లు కూడా ఉన్నారు.కాగా, లొంగిపోయిన ఇద్దరు మహిళా నక్సలైట్లు, మహేష్ తేలం అనే మరో నక్సలైట్‌పై రూ.8 లక్షల రివార్డు ఉందని, 2012 నుంచి వీరు చురుకుగా ఉద్యమంలో పనిచేస్తున్నారని బీజాపూర్ ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. 2020లో సుఖ్మాలో 17

..మిగతా 2 లో

# పల్లా చెరువును కబ్జా చేసిండు

- అనురాగ్ కాలేజీ ముందు స్థానికుల ఆందోళన
- అడ్డుకున్న పల్లా అనుచరులు, తోపులాట
- ఇరువర్గాల పరస్పర ఫిర్యాదులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

హైదరాబాద్‌లో కొద్ది వారాలుగా హైడ్రా చేస్తున్న కూల్చివేతలు హాట్ టాపిక్ గా మారుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సెంటర్ ను కూడా నేలమట్టం చేశారు. ఆ తర్వాత వరుసలో బీఆర్ఎస్ నేతలు మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన కాలేజీలు ఉన్నాయని విపరీతంగా ప్రచారం జరుగుతోంది. వీరి కాలేజీలు కూడా నిబంధనలను ఉల్లంఘించి కట్టారని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే పల్లా రాజేశ్వర్ రెడ్డికి చెందిన విద్యాసంస్థల వద్ద ఉద్రిక్తత ఏర్పడింది. మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఘట్ కేసర్ లో పల్లా రాజేశ్వర్ రెడ్డి కాలేజీ ముందు స్థానికులు ఆందోళనకు దిగారు. చెరువు కబ్జా చేశారంటూ నిరసన వ్యక్తం చేశారు. అయితే, స్థానికులపై పల్లా అనుచరులు దౌర్జన్యం చేసినట్లు తెలిసింది. ఆ కేసు కోర్టు పరిధిలో ఉన్నప్పుడు కాలేజీ ముందు ఎలా ధర్నా చేస్తారంటూ వారు వారించారు. స్థానికులకు, పల్లా అనుచరులకు



మధ్య వాగ్వాదం, తోపులాట చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో పోలీస్ స్టేషన్ లో ఇరు వర్గాలు పరస్పర ఫిర్యాదులు చేసుకున్నాయి.

**కోర్టుకు పల్లా**

పల్లా రాజేశ్వర్ రెడ్డికి అనురాగ్ యూనివర్సిటీ అనే విద్యా సంస్థ ఉంది. దీన్ని నాదం చెరువు బఫర్ జోన్ పరిధిలో నిర్మించారని ఫిర్యాదులు ఉన్నాయి. రాష్ట్ర ఇరిగేషన్ అధికారులు పోలీసులు, హైడ్రా అధికారులకు దీనిపై ఫిర్యాదు చేశారు. పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్ లో కేసు కూడా నమోదైంది. ఆ భవనాలను కూడా కూల్చేస్తారని వార్తలు రావడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం హైకోర్టుకు వెళ్లారు. తన భవనాలపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టును కోరారు. స్టే ఇవ్వాలని కోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు వేశారు. అయితే, చట్ట ప్రకారం నడుచుకోవాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది.



# అమెరికాలో సూర్యాపేట టీచర్ దుర్మరణం

- స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకు వెళ్లి మృతి
- ఐదేళ్ల క్రితం అమెరికా వెళ్లిన ప్రవీణ్

**విశాలభారతి,వెబ్ డెస్క్:**

అమెరికాలో తెలంగాణ వాసి దుర్మరణం చెందాడు. తన ఇంటి సమీపంలోని స్విమ్మింగ్‌పూల్‌లో ఈతకు వెళ్లిన ప్రవీణ్.. ప్రమాదవశాత్తూ అందులో మునిగి మరణించాడు. సూర్యాపేట ఆత్మకూరు (ఎస్) మండలం పాతర్ల పహాడ్‌కు చెందిన నాగయ్యకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో చిన్నవాడైన ప్రవీణ్

..మిగతా 2 లో

# హైడ్రా ప్రతాపం సామాన్యుల మీదేనా?



- పాతబస్తీలో అక్రమనిర్మాణాలు ఎప్పుడు కూలుస్తారు?
- పాతబస్తీకి బుల్డోజర్లు వెళ్లేందుకు పెట్రోలు, డీజిల్ ఉందా?
- ఆక్రమించిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి
- బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వం హైడ్రా పేరుతో సామాన్య ప్రజల మీద ప్రతాపం చూపడం కాదు.. పాతబస్తీలోని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సీఎంకు ధైర్యముంటే సల్కం చెరువులో ఉన్న ఓవైసీ అక్రమ నిర్మాణాలను

..మిగతా 2 లో




# సీట్ల లెక్కతేలింది

- కాంగ్రెస్, ఎన్సీపీ మధ్య కుదిరిన పొత్తు
- సీట్ల పంపకం వివాదానికి తెర
- 90 అసెంబ్లీ స్థానాలకు గానూ.. 32 చోట్ల కాంగ్రెస్, 51 స్థానాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పోటీ

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ, కాంగ్రెస్‌ల మధ్య ఇప్పటికే పొత్తు ఖరారైంది. తాజాగా రెండు పార్టీలూ సీట్ల సర్దుబాటుపై ఓ నిర్ణయానికి వచ్చాయి. తొలి విడత ఎన్నికల నామినేషన్ల దాఖలు ప్రక్రియ మరికొన్ని గంటల్లో ముగియనున్న నేపథ్యంలో ఇరు పార్టీలు ఓ నిర్ణయం తీసుకున్నాయి. జమ్మూకశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలు ఉండగా ఒప్పందం ప్రకారం..

..మిగతా 2 లో

# హైడ్రా కత్తిమీద సాము

## తేడా కొడితే రేవంత్ జైలుకే..

- రేవంత్ పులిమీద స్వారీ చేస్తున్నాడు
- మధ్యలో ఆపేస్తే అదే పులి ఆయనను తినేస్తుంది
- నాగార్జున ఎఫ్ టీఎల్ పరిధిలోనే పంక్షన్ హాల్ కట్టిండు
- సీపీఐ నేత నారాయణ ఆరోపణలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతల అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చెరువులు, కుంటలు, పార్క్‌లకు సంబంధించి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్లలో నిర్మించిన భవనాలు, నిర్మాణాలను హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ హైడ్రా అధికారులు వరుసగా కూల్చివేస్తుండటం నిత్యం వార్తల్లో నిలుస్తోంది. ఈ క్రమంలోనే శనివారం తెల్లవారుజామున మాదాపూర్‌లో ఉన్న హీరో అక్కినేని నాగార్జునకు సంబంధించిన ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను భారీ యంత్రాలు ఉపయోగించి హైడ్రా అధికారులు కూల్చివేయడం తీవ్ర సంచలనంగా మారింది. ఈ విషయం అటు హైకోర్టుకు చేరగా.. మీడియా, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే వివిధ రాజకీయ పార్టీలు రకరకాలుగా స్పందిస్తున్నాయి. ఈ క్రమంలోనే అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న అధికారులు వాటిని కూల్చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే హైడ్రా కూల్చివేతల అంశాన్ని స్వాగతించిన నారాయణ.. హైడ్రా కూల్చివేతల



కారణంగా బడా బాబులు జైళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నారు. అదే సమయంలో బడా బాబుల ఒత్తిడితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే జైలుకు వెళ్లాల్సి వచ్చే ప్రమాదం కూడా ఉందని నారాయణ అన్నారు. హైడ్రా అధికారుల పని తీరు అభినందనీయమని నారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి నోటరీ పద్ధతుల్లో కూడా

..మిగతా 2 లో

# హైడ్రా ప్రతాపం సామాన్యుల మీదేనా?

**మొదటిపేజీ తరువాయి**

కూల్చాలని సవాల్ విసిరారు. 20 ఏళ్లుగా పాతబస్తీలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. బుల్డోజర్లు పాతబస్తీకి వెళ్లడానికి పెట్రోల్, డీజిల్ ఉందో లేదో చెప్పాలని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎన్ని చెరువులు ఉన్నాయి? ఎన్ని ఎకరాల భూమి కబ్జాకు గురైందో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. "అన్యాక్రాంతమైన భూములు ఎవరి పేరుమీద ఉన్నాయో గుర్తించి, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి. ఆ భూముల్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. వాటికి ఫెన్సింగ్ వేస్తారో లేదో వెల్లడించాలి. 13వేల అక్రమ నిర్మాణాలను ఎప్పటి వరకు నేలమట్టం చేస్తారో స్పష్టం చేయాలి. హైదరాబాద్‌లోని 30 చెరువులు 85శాతం కబ్జాకు గురయ్యాయని లెక్కలు చెబుతున్నాయి. హైడ్రాకు చట్టబద్ధత, హక్కులు కల్పించాలి. పాతబస్తీలోని ఓవైసీ అక్రమనిర్మాణాలను ఎప్పటి వరకు కూల్చివేస్తారో చెప్పాలి"అని మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## బీజేపీ జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ అభ్యర్థుల

# తొలి జాబితా విడుదల

**విశాలభారతి,నేషనల్ బ్యూరో:**

అమిత్ షా, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 2024లో జరగనున్న జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఎన్నికలకు అభ్యర్థుల పేర్లను కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది.90 అసెంబ్లీ నియోజకవర్గాలున్న జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు 3 దశల్లో... సెప్టెంబరు 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 4న ఫలితాలు విడుదలవుతాయి. ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత కశ్మీర్‌లో జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇవే. 2014లో జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో ఈ రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతం కాదు. ఆ ఎన్నికల్లో పీడీపీ 28, భారతీయ జనతా పార్టీ 25, జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ 15, కాంగ్రెస్ 12 సీట్ల చొప్పున గెలుచుకున్నాయి. తర్వాత పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ), బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఆ తరువాత జమ్మూ కాశ్మీర్‌లో అమల్లో ఉన్న ఆర్టికల్ 370ని కేంద్రం ఆగస్ట్ 5, 2019 రద్దు చేసి.. జమ్ముకశ్మీర్, లఢక్ అనే కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. దాదాపు 10 ఏళ్ల తరువాత మళ్లీ అక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి. తొలి విడత ప్రచారంలో పాల్గొనే 40 మంది స్టార్ క్యాంపెయినర్ల జాబితాను కూడా విడుదల చేసింది. ఆ ప్రకారం జమ్మూకశ్మీర్ లీడ్ క్యాంపెయిర్‌గా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఉంటారు. కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరి, జేపీ నడ్డా తదితరులు సైతం ఎన్నికల ప్రచారంలో కీలకంగా ఉంటారు. కాగా, స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో పలు రాష్ట్రాలు ముఖ్యమంత్రుల పేర్లను కూడా ప్రకటించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రాజస్థాన్ సీఎం భజన్‌లాల్ శర్మ, హిమాచల్ ప్రదేశ్ సీఎం జైరామ్ ఠాకూర్ తొలిదశ ప్రచారంలో పాల్గొంటారు. బీజేపీ మాజీ ప్రధాన కార్యదర్శి, ఇటీవలే జమ్మూకశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమితులైన రామ్ మాధవ్, జమ్మూకశ్మీర్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇన్‌చార్జి తరుణ్ చుగ్, జమ్మూకశ్మీర్ బీజేపీ చీఫ్ రవీందర్ రైనా, ఎంపీ జుగల్ కిషోర్ శర్మ, రాజ్యసభ సభ్యుడు గులాం అలీ ఖతన, ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) అశోక్ కౌల్, జమ్మూకశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు సోఫి యూసుఫ్ సైతం ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీకి మూడు విడతలుగా సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1న పోలింగ్ జరుగుతుంది. అక్టోబర్ 4న ఫలితాలు వెలువడతాయి. 2019లో 370వ అధికరణ రద్దు, రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా రాష్ట్రాన్ని విభజించిన తరువాత జమ్మూ కశ్మీర్‌లో జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవే కావడం విశేషం.

# త్వరలో 35 వేల నౌకర్లు

**మొదటిపేజీ తరువాయి**

135 మంది లబ్ధిదారులకు చెక్కులు అందించగా.. అత్యధికంగా రంగారెడ్డి జిల్లాలో 14 మంది అభ్యర్థులకు, వరంగల్ అర్బన్ నుంచి 12, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నుంచి 11, నల్గొండ జిల్లా నుంచి 10, ఖమ్మంలో 9, కరీంనగర్ నుంచి 8 మంది సివిల్స్ ప్రిలిమ్స్ క్వాలిఫై కాగా వారికి ఆర్థిక సాయం అందించారు. అలాగే, కుమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మెదక్, నారాయణపేట, వికారాబాద్, వనపర్తి జిల్లాల నుంచి ఒక్కొక్కరు సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించారు.

# కవిత బెయిల్ పై నేడే విచారణ

**మొదటిపేజీ తరువాయి**



రోహత్గీ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఈసారి కవితకు బెయిల్ తప్పకుండా వస్తుందనే నమ్మకంతో బీఆర్ఎస్ నాయకత్వం ఉంది. కవిత మార్చిలో జైలుకు వెళ్లగా.. జూలై 16న తొలిసారి అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు కవితను ఢిల్లీలోని దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రెండు రోజుల తర్వాత 18న ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరచగా, తనకు ఎదురవుతున్న అనారోగ్య సమస్యలను జడ్జి కావేరి బవేజా దృష్టికి తీసుకెళ్లారు. కవిత విజ్ఞప్తి మేరకు ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలకు అనుమతి ఇచ్చారు. అప్పటి నుంచి ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తిగా మెరుగుపడలేదు. జైలు వైద్యులే ఆమెకు వైద్యం అందిస్తున్నారు. మళ్లీ ఆగస్టు 22న కవిత అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఢిల్లీ ఎయిమ్స్‌కు కవితను తరలించి.. ఆమె భర్త అనిల్ సమక్షంలో వైద్య పరీక్షలు చేశారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల సమయంలో తిరిగి జైలుకు తరలించారు. ఆమె సుమారు ఐదున్నర నెలల నుంచి జైలులోనే ఉన్నారు. జైలుకు వెళ్లిన తర్వాత ఆమె సుమారు 11 కేజీల బరువు తగ్గారు.

# 25 మంది సాయుధ మావోయిస్టులు లొంగుబాటు



**మొదటిపేజీ తరువాయి**

మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన, 2021లో బిజాపూర్‌లో 22 మంది భద్రతా సిబ్బంది మృతికి కారణమైన దాడిలో మహిళా నక్సలైట్ మాడ్కం ప్రమేయం ఉందని తెలిపారు.మరో ఇద్దరు నక్సల్స్ మోనుపై రూ.3 లక్షలు, జైదేవ్ పోడియంపై రూ.1, గుడ్డు కకెమ్, సూదరు పూనెమ్‌లపై చెరో రూ.10,000 చొప్పున రివార్డు ఉన్నట్టు చెప్పారు. మావోయిస్టు సిద్ధాంతాలు, గిరిజనులపై జరుగుతున్న అకృత్యాలతో విసిగిపోయి వీరంతా లొంగిపోయినట్టు తెలిపారు. లొంగిపోయిన వారికి రూ.25,000 చొప్పున ఆర్థిక సాయం, ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పునరావాసం కల్పిస్తామన్నారు. తాజా లొంగుబాట్లతో ఈ ఏడాది జిల్లాలో లొంగిపోయిన నక్సల్స్ సంఖ్య 170 మందికి చేరిందని, ఇదే సమయంలో జిల్లాలోని 346 మంది మావోయిస్టులను అరెస్టు చేశామని ఎస్పీ తెలిపారు



# హైడ్రా కత్తిమీద సాము

**మొదటిపేజీ తరువాయి**

కొందరు అమ్మకాలు చేశారని.. ఎన్ కన్వెన్షన్ విషయంలో నాగార్జున నుంచి డబ్బులు వసూలు చేసి.. చెరువును మళ్లీ పునర్నిర్మాణం చేయాలని ప్రభుత్వానికి నారాయణ సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి పులి మీద సవారీ చేస్తున్నారని.. మధ్యలో ఆపేస్తే.. అదే పులి తినేస్తుందని హెచ్చరించారు. ఇక ఎన్ కన్వెన్షన్ సెంటర్‌ను నాగార్జున.. చెరువు బఫర్ జోన్‌లో కాకుండా ఏకంగా ఎఫ్‌టీఎల్ పరిధిలోనే నిర్మించారని ఆరోపించారు. ఇక ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ చెబుతున్నట్లు ప్రభుత్వ ఆఫీస్‌లు కూల్చేసే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని హితవు పలికారు. ప్రభుత్వ సంస్థలు ప్రజలకు సేవలు అందిస్తున్నాయని.. వాటితో ప్రైవేటు నిర్మాణాలు పోల్చడం సరికాదని నారాయణ తెలిపారు. మరోవైపు.. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆయన జన్మస్థలం అయిన జైళ్లను బాగు చేయాల్సిన అవసరం ఉందని నారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని మగ్ధుమ్ భవన్‌లో మీడియాతో మాట్లాడిన నారాయణ ఈ విషయాలు వెల్లడించారు. ప్రధానమంత్రి అయిన తర్వాత నరేంద్ర మోదీ.. తాను సన్యాసిని అని.. తనకు అవినీతి చేయాల్సిన అవసరం లేదని చెప్పారని గుర్తు చేశారు. ఇక బ్యాంకులకు అప్పులు ఎగ్గొట్టిన వాళ్లలో ఒక్క విజయ్ మాల్య మినహా మిగితా అందరూ గుజరాత్ రాష్ట్రానికి చెందినవారేనని నారాయణ గుర్తు చేశారు. అదానీ సొంతంగా వ్యాపారంలో ఎదగలేదని.. ప్రధాని మోదీ దయతోనే ఆ స్థాయికి వచ్చారని నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సెబీ కూడా అదానీకి దాసోహం అయ్యిందని తీవ్ర విమర్శలు గుప్పించారు.

## అమెరికాలో సూర్యాపేట

# టీచర్ దుర్మరణం

**మొదటిపేజీ తరువాయి**



(41) హైదరాబాద్‌లో ఎమ్మెస్సీ చదివాడు. కొంతకాలం ఆస్ట్రేలియాలో ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. ఐదేళ్ల క్రితం అమెరికా వెళ్లి అక్కడ ఉపాధ్యాయుడిగా టీచర్‌గా స్థిరపడ్డాడు. అక్కడే తన భార్య శాంతితో కలిసి ఓ ఇంట్లో నివాసం ఉంటున్నాడు. అయితే భారతీయ స్థానిక కాలమాన ప్రకారం శనివారం ఉదయం 8 గంటలకు ఇంటి సమీపంలోని స్విమ్మింగ్‌పూల్ వద్దకు ఈత కొట్టేందుకు వెళ్లాడు. ఈత రాకపోవడంతో ప్రమాదవశాత్తూ అందులో మునిగి చనిపోయాడు. ప్రవీణ్ చనిపోయిన విషయాన్ని ఆయన భార్య శాంతి కుటుంబసభ్యులకు ఫోన్ చేసి చెప్పారు. దీంతో పాతర్ల పహాడ్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రవీణ్ మృతదేహాన్ని త్వరగా స్వగ్రామానికి తీసుకురావడానికి ప్రభుత్వం సహకరించి ఆదుకోవాలని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి కాల్ చేసి సహాయం అడిగారు.

# యూటర్న్ గవర్నమెంట్


**- కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్**

విశాలభారతి,నేషనల్ బ్యూరో:
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (UPS)పై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం మొదలైంది. మూడోసారి అధికారం చేజిక్కించుకున్న ఎన్డీఏ ప్రభుత్వం, తమ నిర్ణయాలపై యూటర్న్ తీసుకుంటోందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. యూపీఎస్‌లో 'యూ' అంటే 'యూనిఫైడ్' కాదని, 'యూటర్న్' అని ఎద్దేవా చేశారు. జూన్ 4 తర్వాత మూడోసారి బీజేపీ నేతృత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైంది అప్పటి నుంచి తమ నిర్ణయాలపై ప్రభుత్వం వెనక్కి తగ్గుతూ వస్తోంది. వక్ఫ్ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపింది, బ్రాడ్‌కాస్ట్ బిల్లును వెనక్కి తీసుకుంది. లేటరల్ ఎంట్రీ ప్రకటన ఇచ్చి, దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తడం వల్ల వెనక్కి తగ్గింది. తాజాగా యూపీఎస్ విషయంలోనూ అదే జరిగింది. ఇలా ప్రతి విషయంలోనూ యూటర్న్ తీసుకుంటోంది" అంటూ ఖర్గే ఎక్స్‌లో విమర్శనాస్త్రాలు సంధించారు.ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ స్పందించారు.

# సీట్ల లెక్కతేలింది

**మొదటిపేజీ తరువాయి**

32 చోట్ల కాంగ్రెస్, 51 స్థానాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ పోటీ చేయనున్నాయి. ఈ విషయాన్ని జమ్మూకశ్మీర్ యూనిట్ కాంగ్రెస్ చీఫ్ తారిఖ్ హమీద్ కర్రా మీడియాకు వెల్లడించారు. ఐదు స్థానాల్లో కాంగ్రెస్, ఎన్‌సీల మధ్య స్నేహపూర్వక పోటీ ఉంటుందని తెలిపారు. మిగితా రెండు స్థానాల్లో సీపీఎం, జేకేఎన్‌పీపీ అభ్యర్థులు పోటీ చేస్తారని తెలిపారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు కేంద్రపాలిత ప్రాంతం జమ్మూకశ్మీర్ సిద్ధమవుతోంది. ఈ క్రమంలోనే సీట్ల పంపకాలపై ఇరు పార్టీల మధ్య చర్చల వేళ విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. దీన్ని పరిష్కరించేందుకు కాంగ్రెస్ ఇద్దరు సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, సల్మాన్ ఖుర్షీద్‌లను ట్రబుల్ షూటర్స్‌గా శ్రీనగర్‌కు పంపగా.. ఆ చర్చల ఫలితంగా సీట్ల పంపకాలపై క్లారిటీ వచ్చినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్, ఎన్‌సీ ఒప్పందానికి కట్టుబడి ఉన్నాయని హమీద్ పేర్కొన్నారు. తాజాగా సీట్ల సర్దుబాటుపై సమావేశంలో చర్చించిన అంశాలు ఆయన వెల్లడించారు. జమ్మూకశ్మీర్‌లో చివరగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత ప్రభుత్వ ఏర్పాటుకు పీడీపీతో భాజపా పొత్తు పెట్టుకుంది. 2019లో కేంద్రం 'ఆర్టికల్ 370'ని రద్దు చేసింది. జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలు (జమ్మూకశ్మీర్, లద్దాఖ్)గా విభజించింది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాలకు మూడు దశల్లో (సెప్టెంబరు 18న తొలి విడత, సెప్టెంబరు 25న రెండో విడత, అక్టోబరు 1న మూడో విడత) పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబరు 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.



# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**ఆర్మూర్ ,విశాల భారతి** నందిపేట్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో శ్రీకృష్ణ అష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పిల్లలు పాల్గొని కేరింతలు కొట్టారు. ఉట్టి కొట్టిన వ్యక్తిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దూడ వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ బ్యాగరి జీవన్, అల్లేపు గంగాధర్, బ్యాగరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో

# పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, విశాలభారతి :**శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్పల్లి కమలప్రసన్న నగర్ కాలనీ లోని ఇస్కాన్ టెంపుల్ లో ఘనంగా నిర్వహించిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆల్విన్ కాలనీ కార్పొరేటర్ శ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులందరితో కలిసి అభిషేకాలు అర్చనలతో హరే రామ హరే కృష్ణ సంకీర్తనలతో స్వామి వారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ యశోదా శ్రీకృష్ణుని ఆశీర్వాదం ఎల్లవేళలా మనందరిపైన ఉండాలని కోరుకుంటూ, ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియచేసారు. కృష్ణాష్టమి పండుగను అత్యంత సుందరంగా వేడుకలను ఘనంగా నిర్వ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కూకట్పల్లి ఇస్కాన్ ఆలయ పెద్దలకు అభినందనలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ ఆలయ ప్రెసిడెంట్ మహాశృంగదాసు, జై శ్రీ కృష్ణ ప్రభు జి, మనోజ్ ప్రభు జి, శ్రీవాణి మాతాజీ, సునీల్ రాటి ప్రభు జి, డి.నరసింహులు, కె.శ్రీనివాస్, పోశెట్టిగౌడ్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా అక్రమనిర్మాణాల కూల్చివేతలుంటాయి

- రాజకీయ కక్ష సాధింపు చర్యలు ఉండవు
- హైడ్రాకి ప్రజల నుంచి మంచి స్పందన
- చెరువులు ఆక్రమణలపై ప్రభుత్వం సీరియస్ గా ఉంది
- హైదరాబాద్ లేక్ సిటీగా పూర్వ వైభవం తీసుకువస్తాం
- రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

చెరువుల పరిరక్షణకు హైదరాబాద్తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేతలు జరుగుతాయని రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హైదరాబాద్లో హైడ్రా కూల్చివేతలపై స్పందించిన ఆయన రాష్ట్రంలో చెరువులను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను కూల్చివేస్తామని తెలిపారు. తెలంగాణలో ముందుగా రాజధాని నగరంలో తర్వాత అన్ని జిల్లాల్లో ఏఏ చెరువులు ఆక్రమణకు గురయ్యాయో గుర్తిస్తారని, తర్వాత వాటి పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. భౌగోళిక పరిస్థితుల్లో వాతావరణ కాలుష్యం నుంచి పరిరక్షించేందుకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.
గతంలో ఉన్న చెరువులకు ప్రభుత్వం లెక్కలకు అనుగుణంగా కూల్చివేతలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా చెరువుల పరిరక్షించుకోవాలని స్వచ్ఛంద సంస్థలకు, గతంలో ఇక్కడ చెరువు ఉండే అని తెలిసిన వారు ఏవరైనా పోలీసు అధికారులు, రెవెన్యూ, ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి చెరువుల పరిరక్షణ స్థానికులదేనని ప్రభుత్వం ఎవరి మీద రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేయదన్నారు.







**ముద్దులొలికే చిన్న కన్నయ్యలు**

శ్రీకృష్ణాష్టమి సందర్భం పలు పాఠశాలలో అంగరంగవైభవంగా వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తక్షశిల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చిన్నారి గోపికలు, కన్నయ్యలు వేషాదరణలో విద్యార్థులు సందడి చేశారు. కృష్ణుడి అలంకరణతో విద్యార్థినివిద్యార్థులు ఎంతగానో ఆకట్టుకున్నారు.

- విశాలభారతి, సిరిసిల్ల జిల్లా

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
జనరల్ న్యూస్
మంగళవారం, 27.08.2024
హైదరాబాద్


# డ్యూటీకి వెళ్లి తిరిగి రాలేదు

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మల్కాజిగిరి పోలీసులు



**మల్కాజిగిరి, విశాలభారతి:** డ్యూటీకి వెళ్లిన ఓ ఉద్యోగి కనిపించకుండాపోయిన ఘటన మల్కాజిగిరి ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మల్కాజిగిరి, ఐఎన్ నగర్, వాటర్ ట్యాంక్ సమీపం లో నివసించె నవీన్ (29) అనే వ్యక్తి గత కొంత కాలంగా ఫ్లిప్కార్ట్ లో జాబ్ చేస్తున్నాడు. అయితే ఈనెల 21 న రోజూలాగానే తన ఆక్టీవాపై డ్యూటీకి వెళ్లాడు. నాలుగు రోజులయిన ఇంటికి రాకపోవడంతో సోమవారం తన కొడుకు డ్యూటీకి వెళ్లి తిరిగి రాలేదని నవీన్ తండ్రి దావేద్ పోలీసులకు కంప్లైంట్ చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.





# గోపిక గెటప్‌లో అలరించిన నిసిక, యసశ్విని యాదవ్

**మల్కాజ్గిరి, విశాలభారతి:** శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా మల్కాజిగిరిలోని పలు ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు పలువురు. అనంతరం చిన్నారులు రాధాకృష్ణ, గోపికల వేషధారణలో సందడి చేశారు. గౌతం నగర్ డివిజన్లో నివసించె సాయికుమార్, కీర్తి దంపతుల నిసికా (15 నెలల), బొల్లారానికి చెందిన శ్రీశైలం యాదవ్, పార్వతి దంపతులు యసశ్విని యాదవ్ (1.5)లు గోపికల వేషధారణలోఅలరించారు.




# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

- ఏసిపి శ్రీనివాసరావు

**కూకట్ పల్లి,విశాలభారతి:** వినాయక చవితి వేడుకల లో ప్రజలందరూ తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాసరావు వెల్లడించారు. సోమవారం గణేష్ మండప నిర్వాహకులతో కలిసి ఎన్ కే ఎన్ ఆర్ గార్డెన్ లో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాసరావు మాట్లాడుతూ. త్వరలో జరగబోయే వినాయక చవితి వేడుకలకు డీజే అనుమతి లేదని తేల్చి చెప్పారు. ఈ 11 రోజులపాటు జరిగే ఈ వేడుకలలో ప్రజలందరూ నిబంధనలను అతిక్రమించకుండా పాల్గొనాలని సూచించారు. ప్రజలకు పోలీసులు ఎప్పుడూ అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన పనుల పైన వారికి అవగాహన కల్పించి దిశ నిర్దేశం చేశారు. పండుగ సమయంలో ఎలాంటి అపశృతులు జరగకుండా కమిటీ నిర్వాహకులు ముందస్తు ఏర్పాట్లను చేసుకోవాలని అదేవిధంగా సమయానికి అనుగుణంగా వినాయక నిమజ్జనం కూడా పూర్తయ్యేలా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పోలీస్ సిబ్బందితోపాటు వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




# జనాభా ప్రాతిపదికన ఎస్సి రిజర్వేషన్ 20 శాతానికి పెంచాలి

- డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము భరత్

**కల్వకుర్తి, విశాల భారతి** జనాభా ప్రాతిపదికన ఎస్సీ రిజర్వేషన్ను 20 శాతానికి పెంచాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ ప్రభుత్వాన్ని కోరారు. కల్వకుర్తి పట్టణం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడారు. గతంలో రిజర్వేషన్ శాతం 15% ఇచ్చారు. ఇప్పటికీ ప్రభుత్వాలు ఆ పదిహేను శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నాయి. ఇప్పుడున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఎస్సీ జనాభా భారీ స్థాయిలో పెరిగింది. జనాభా ప్రాతిపదికన 20 శాతానికి రిజర్వేషన్ పెంచాలని అన్నారు. బీసీ జనాభా ప్రాతిపదికన 34 శాతానికి ఉన్నదాన్ని 24 తగ్గించారు. ప్రస్తుతం బీసీ జనాభా భారీగా పెరిగింది కావున జనాభా ప్రాతిపదికన కూడా 34 శాతం రిజర్వేషన్ పెంచాలని కొమ్ము భరత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యం ఏదో ఒక చోట దళితులకు అవమానాలు, దాడులు, హత్యలు నిత్య కృత్యంగా కొనసాగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు అని అన్నారు. ఇప్పటికైనా పాలక వర్గాలు అంటరానితనం నిర్మూలన కోసం ప్రత్యేక క్యాంపియన్ చేపట్టాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులను పకడ్బందీగా అమలు పరచాలని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించకుండా వారి వాడల్లో మౌలిక సదుపాయాలు మంచినీరు విద్యుత్తు సిసి రోడ్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు వారికి ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. పలు గ్రామాలలో జీవిత కాలం దళితులు శ్రమజీవులుగా కష్టజీవులుగా సంపద సృష్టిస్తున్న అన్ని వర్గాలకు సేవ చేస్తున్న బ్రతికి నందుకు కుంట భూమి లేదు కనీసం చనిపోయినాడు పూడ్చిపెట్టడానికి కూడా చాలా గ్రామాలలో స్మశాన వాటిక స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రెండు లక్షల వరకు మాఫీ పంద్రాగస్టు లోపే అని చెప్పి ముఖ్యమంత్రి ఆగస్టు పూర్తి కావాస్తున్న ఇంకా 50 శాతానికి పైగా రైతాంగానికి మాఫీ కాక పెట్టుబడులకు డబ్బులు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఊకదంపుడు ఉపన్యాసాలు మాని అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి ఈ ప్రభుత్వం ముఖ్యమంత్రి చిత్తశుద్ధిని చాటుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు గడ్డం శ్రీను, నాయకులు భీమయ్య, శ్రీనివాసులు, తేజ, ఝాన్సీ లక్ష్మీబాయి, రవి, పరుష రాములు, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడిలో శ్రీకృష్ణాష్టమి సంబరాలు



**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో అంగన్వాడి ఉపాధ్యాయులు కొమ్ము మంగ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో బాల బాలికలు శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు గోపిక, శ్రీకృష్ణుని, వేషాధారణలో ఘనంగా సంబరాలు జరుపుకొని ఎంతో సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు ఇటువంటి ఫెస్టివల్స్ సందర్భంగా చేసే ప్రోగ్రామ్స్ (కలలు) వారిని ప్రేరోపించడానికి వారి మెదడుకు పదునుగా ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు పిల్లలు వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ విద్యా మందిర్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు





**బాల్కొండ, విశాల భారతి** భీమ్‌గల్ పట్టణంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హిందూ పంచాంగం ప్రకారం శ్రావణ మాసంలోని కృష్ణపక్షంలో వచ్చే అష్టమి తిథి రోజున కృష్ణాష్టమిని జరుపుకుంటారు. భాగవతం ప్రకారం విష్ణుమూర్తి దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ కొరకు తన దశావతారాలలో 8వ అవతారంగా శ్రీకృష్ణుడిగా జన్మించాడు. శ్రీకృష్ణుడు తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్నదొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసు దోచుకున్నాడు. గోపబాలకుడిగా, సోదరునిగా,అసుర సంహారిగా ,ధర్మ సంరక్షకుడిగా ఇలా ఎన్నో పాత్రలను పోషించి జగద్గురువుగా పేరొందినాడని విద్యార్థులకు ఉపాధ్యాయులు వివరించారు. అనంతరం పాఠశాలలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో చిన్నారులు శ్రీకృష్ణ,గోపికల వేషధరణలో ప్రదర్శించిన శ్రీకృష్ణ లీలలు,నృత్యాలతో పాటు ఉట్టిని పగులగొట్టే సన్నివేశాలు అందరిని ఆకట్టుకున్నాయి.అలాగే శ్రీకృష్ణ,గోపిక వేషధారణలలో వచ్చిన విద్యార్థులందరికీ పాఠశాల కమిటీ సభ్యులు మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు గంగారాం,కార్యదర్శి నర్సయ్య,విద్యా విషయక సలహాదారు యేన్న,శ్రీధర్, గణేష్,ప్రధానాచార్యులు రాస రవికుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

- 29న ధర్నాలను జయప్రదం చేయండి
- సిపిఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మి

**సూర్యాపేట, విశాలభారతి** రుణమాఫీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మాట నిలబెట్టుకోవాలని, రైతులందరికీ రుణమాఫీ వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న తహసీల్దార్ కార్యాలయాల ముందు జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐఎం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం రుణమాఫీ చేయాలన్నారు. రుణమాఫీ అమలు కోసం రేషన్ కార్డు నిబంధన ఎత్తివేయాలని, రూ.2 లక్షల పైనున్న మొత్తాన్ని చెల్లించకుండానే మాఫీ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం మందికే రుణమాఫీ చేశారని ఇంకా 60 శాతం మందికి మాఫీ కాలేదన్నారు. హైడ్రా ఆధ్వర్యంలో హైదరాబాదులో అక్రమ కట్టడాలను కూల్చివేయడం మంచి పరిణామం అని వెంటనే రాష్ట్రవ్యాప్తంగా అక్రమ కట్టడాలను కూల్చివేత అమలు చేయాలని పేర్కొన్నారు. 73వ షెడ్యూల్ పరిశ్రమల కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపజేయాలన్నారు. 29 న పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ముందు సిపిఐఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ ధర్నాకు రుణమాఫీ కానీ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎలుగూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆకట్టుకున్న చిన్ని కృష్ణుల వేషధారణలు



**చిగురుమామిడి, విశాల భారతి:** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో వేడుఃఖాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పలు వార్డుల్లో తమ చిన్నారి పిల్లలకు చిన్ని కృష్ణుడు వేషాధారణ,గోపిక,రాధ వేషధారణలు వేసి అందంగా అలంకరించారు. చిన్ని కృష్ణుడు గోపిక రాధా వేషధారణలు పలువురిని ఆకట్టుకున్నాయి. పిల్లనగ్రోవితో చిన్నారుల ఆట పాటలు అందరినీ ఆలరించాయి. పలు వార్డులో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పత్తెం హన్షిత్,శేషం విద్వాన్,కానవేణి ప్రజ్వల్, కానవేని హరినందు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- ఊరేగింపు ఉట్లు కొట్టి సంబరలు

**వనపర్తి, విశాల భారతి::** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణపక్షంలో అష్టమి తిథి రోహిణి నక్షత్రంలో అర్ధరాత్రి సమయంలో గోపాలుడు జన్మించినట్లు ప్రగాఢ విశ్వాసంతో ప్రతి సంవత్సరం అదే తిథి నక్షత్రం రోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకోవడం ఆనవాతిగా వస్తుంది. శ్రీకృష్ణుడు హిందూమతంలో ఒక దేవుడుగా అవతరించాడు. హిందూ మతంలో ప్రత్యేకించి వైష్ణవులలో శ్రీ కృష్ణుని పూజ దేశమంతట చాలా పవిత్రంగా జరుపుకుంటారు. చిన్ననాటి చిన్ని కృష్ణుని జ్ఞాపకాల ప్రకారం పాలు పెరుగు వెన్నతో కూడిన ఎత్తు ప్రదేశంలో ఉట్లను ఏర్పాటు చేసి ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేస్తారు. వనపర్తి జిల్లా కేంద్రంలో యాదవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని రామాలయం పొట్టి శ్రీరాములు చౌరస్తా, రాజీవ్ చౌరస్తా, గాంధీ చౌరస్తా, తదితర ప్రాంతాలలో చిన్ని కృష్ణుని విగ్రహంతో ప్రదర్శన నిర్వహించారు, వనపర్తి జిల్లాలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధల మధ్య జరుపుకున్నారు.



# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**మునుగోడు, విశాల భారతి** మునుగోడు మండల కేంద్రంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. గోపిక రాధ వేషధారణాలు చిన్నారుల ఆటపాటలు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సాగర్ల లింగస్వామి,కర్నాటిస్వామి యాదవ్, మిరియాల వెంకన్న, మిరియాల మధుకర్, చాపల శీను, బొడ్డు నాగరాజ్ గౌడ్, సాగర్ల శ్రీను, యస రాణి శ్రీను, పాల్వాయి జితేందర్ రెడ్డి పాలకూరి సుఖేందర్, తదితరులు పాల్గొన్నారు



# సోలిపేటలో ఘనంగా బీరవోలు సంజీవరెడ్డి 12వ వర్ధంతి

**సూర్యాపేట, విశాల భారతి** స్వాతంత్ర సమరయోధుడు సిపిఎం నాయకులు కామ్రేడ్ బీరవోలు సంజీవరెడ్డి 12వ వర్ధంతి వారి స్వగ్రామం సూర్యాపేట మండలం సోలిపేట గ్రామంలో ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా వారి స్తూపం వద్ద వారి కుమారులు మాజీ ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, వీరారెడ్డి, సిపిఎం సూర్యాపేట మండల నాయకులు చెరుకు సత్యం, సిపిఎం రామచంద్రపురం నాయకులు జలగం సత్తయ్య, పొదిల అంజయ్య, కుంభం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు రామసాని రమేష్ నాయుడు, మాలి అనంతరెడ్డి, గోగిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు పుష్పగుచ్చాలు ఉంచి మౌనం పాటించి వారికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డిని ఉద్దేశించి పలువురు మాట్లాడారు.




# ఎస్సై సృజన్ కుమార్ ను కలిసిన ఆర్ఎంపీ, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**దేవరుప్పుల విశాల భారతి** దేవరుప్పుల మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై సృజన్ కుమార్ ను దేవరుప్పుల మండల ఆర్ఎంపీ,పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,జనగామ జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ,దేవరుప్పుల మండల ఆర్ఎంపీ,పిఎంపి అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు గుండు సుధాకర్,కార్యదర్శి సాధు రఘునాథ్ రెడ్డి,కోశాధికారి తీగల సత్యనారాయణ,సభ్యులు గరిగంటి ప్రభాకర్,కొంగ సతీష్,కర్రె శ్రీశైలం,చింతకింది మహేష్, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



# పి హెచ్ సి పరిశీలన

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీనివాస్

**చింతపల్లి విశాల భారతి** చింతపల్లి మండల పరిధిలోని గోడకొండ్ల వీటి నగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నల్లగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పి.శ్రీనివాస్ సోమవారం ఆసుపత్రిని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ప్రతినిత్యం ఎంత ఒపీ అవుతుంది సిబ్బంది.. సరియైన సమయానికి వస్తున్నారా లేదా అనే విషయాలపై క్షుణంగా అడిగి వివరాలు సేకరించారు. అదేవిధంగా పీహెచ్సీ పరిధిలో ఎన్ని డెంగ్యూ కేసులు, నమోదయ్యాయని వాకబు చేశారు. గ్రామాల్లోని ఏఎన్ఎంలు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని ఏ గ్రామంలో ఎవరెవరు ఏఎన్ఎంలు పనిచేస్తున్నారు.. ఆయా గ్రామాల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటున్నారా లేదా అని పి హెచ్ సి వైద్యాధికారిణిని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు మురికి నీరు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యపై అధికారులతో చర్చించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కె సరవి, పి ఎస్ సి వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో భక్తులతో కిట కిటలు ఆడారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొత్తపెల్లి గ్రామంలో సాయి విహార్ వెంచర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.



# శ్రీకృష్ణుని జీవితం మానవాళికి గొప్ప సందేశం

- **వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు**

**సూర్యాపేట, విశాలభారతి** దుష్ట శిక్షణ, శిక్ష రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడు కృష్ణ భగవానుడని, ఆయన జీవితం మానవాళికి గొప్ప సందేశం అని 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. సోమవారం శ్రీ కృష్ణుని జన్మదినం కృష్ణాష్టమి సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని విద్యానగర్ 45 వ వార్డు విద్యానగర్ నందు గల గండూరి జానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద అంగన్ వాడి కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో ముఖ్య అతిథిగా వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. శ్రీకృష్ణుడు బోధించిన భగవద్గీత మానవాళికి ఆదర్శం అన్నారు.చిన్ని కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు అలరించి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు ఉట్టి కొట్టారు. పరుగుపందెంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ లు మాట్లాడుతూ శ్రీ కృష్ణుని జన్మ దిన వేడుకలు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారని, అత్యంత ఆనందోత్సాహాలతో విదేశాలలో, దేశవ్యాప్తంగా క్రష్ణాష్టమి వేడుకలను జరుపుకుంటారని అన్నారు. శ్రీ కృష్ణుని బాల్యమంతా స్నేహితుల మధ్య బృందావనంలో ఆటపాటలతో గడిపాదరని, శ్రీ కృష్ణుడు భోధించిన భగవద్గీత మానవాళికి మార్గదర్శకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ దంపతులు బహుమతులను అందించి ఆశీర్వదించి, స్వీట్లు, బిస్కట్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ మల్లీశ్వరి, ఉమామహేశ్వరి, సంధ్య, నవనీత, జ్యోతి, దివ్య, ప్రమధుల, పద్మ, కుక్కడపు భిక్షం, సందీప్, ఇస్మాయిల్, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



**కోదాడ, విశాలభారతి:** శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను కోదాడ పట్టణంలోని మాస్టర్ మైండ్ స్కూల్‌లో నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారి విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో అలరించారు. కులమతాలకు అతీతంగా నిర్వహించే వేడుకకు చిన్నారులు వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటాపాటలు అందరినీ అలరించాయి. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించినట్లు తెలిపారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ పొట్ట కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# బట్ట ఎల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

- **నల్ల శ్రీరాములు..**

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం,గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్ట ఎల్లయ్య అనారోగ్యంతో గత మూడు రోజుల క్రితం మరణించగా దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు సోమవారం వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేసారు. వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఓడపెల్లి రవీందర్,బోనగిరి యాకస్వామి,అంజయ్య,రాంచంద్రారెడ్డి,నడిదే చెలమా రెడ్డి, ఉప్పుల ఉప్పలయ్య, ఉప్పుల మహేష్, తదితరులున్నారు.

# సర్దార్ మృతి బాధాకరం


- **జూలూరు గౌరి శంకర్**

**నడిగూడెం, విశాలభారతి:** తెలుగుదేశం పార్టీ నాయకులు, సీనియర్ టైలర్ సర్దార్ మృతి బాధాకరమని సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు జూలూరి గౌరీ శంకర్ అన్నారు. సోమవారం నడిగూడెం గ్రామానికి చెందిన సర్దార్ అకాల మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాల లేసి నివాళులర్పించారు. నడిగూడెం గ్రామ వాసిగా జూలూరు గౌరీశంకర్ తన చిన్న నాటి మిత్రులు,ఇంటి పక్కనే సోదర భావంతో కలిసి మెలిసి ఉన్న సర్దార్ కుటుంబంతో తనకున్న స్నేహభావాన్ని గుర్తు చేసుకొని ఆవేదన వ్యక్తం చేశారు. తామంతా కుటుంబ సభ్యులుగా ఉండే వారిమన్నారు. సర్దార్ ఆత్మకు శాంతి కలగాలన్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట నడిగూడెం మండల



విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎండి ఖలీల్ అహ్మద్ ,జూలూరు వెంకటాచారి,యూసఫ్ తదితరులు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి




**పినపాక, విశాలభారతి:** మండల పరిధిలో గల పాండురంగాపురం గ్రామానికి చెందిన కొమరం సమ్మక్క వయసు 26, కొమరం సర్వేశ్ వైయసు 29, దంపతులు సోమవారం ఉదయం విద్యుత్ షాక్ కి గురయ్యారు. ఉదయం షాప్ లో వస్తువులు సర్ధుతుండగా విద్యుత్ షాక్ కి గురిఅయి స్పృహ తప్పి పడిపోగా బంధువులు మణుగూరులోని ఏరియా వందపడకల ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే సమ్మక్క మృతి చెందినట్లు తెలిపారు, మృతురాలి భర్త ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉంది, మృతురాలికి ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. సమ్మక్క మృతితో ఆ గ్రామంలోని విషాదఛాయలు అమ్ముకున్నాయి.





# లిడ్ క్యాప్ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి మండలం రాయదుర్గంలో భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలు కూల్చివేతను చేపట్టారు. లిడ్ క్యాప్ కు చెందిన రాయదుర్గం సర్వేనెంబర్ 2, 3, 4, 5లో ప్రభుత్వ స్థలాల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను లిడ్ క్యాప్ స్థలంలో ఉన్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. అయితే అక్కడి స్థలాల్లో ఉన్న వారు మాత్రం గత 40 సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.



# స్త్రీలకు అన్ని రంగాలలో ప్రాధాన్యత కల్పించాలి

- **మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం**
- **స్త్రీల పై చేయి వేయాలంటే భయపడే శిక్షలు విధించాలి**

**డోర్నకల్,విశాలభారతి:** పెద్దముప్పారం గ్రామంలో ప్రగతిశీల మహిళా సంఘం తొర్రూరు డివిజన్ సహాయ కార్యదర్శి ఊడుగుల కనకమ్మ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఉన్నటువంటి పితృస్వామ్య ఆధిపత్యానికి,మనువాద భావజాలానికి వ్యతిరేకంగా పోరాడదామని పిలుపునిచ్చారు.అర్ధ శతాబ్ద కాలంగా మహిళల అభ్యున్నతికోసం నిరంతరం పోరాడుతూ,స్త్రీలకు విద్యా, వైద్యం, ఉపాధి తో పాటు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా అవకాశాలు కల్పించబడాలనే లక్ష్యంతో ప్రగతిశీల మహిళా సంఘం ఉద్యమిస్తోంది అన్నారు. ప్రస్తుత కాలంలో మహిళలపై జరుగుతున్న దాడులు, హత్యాచారాలు నేటి ప్రభుత్వాల వైఫల్యమే అన్నారు. దేశంలో డ్రగ్స్,మత్తు పదార్థాలను కట్టడి చేయడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు.వీ టి కారణంగానే మత్తులో కొన్ని మానవ మృగాలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. ఇటువంటి వాళ్ళను ప్రభుత్వాలు కఠినంగా శిక్షించాలన్నారు. స్త్రీ, పురుష అంతరాలు లేని సమాజ నిర్మాణం కోసం పిఓడబ్ల్యూ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు ఊడుగుల ఐలమ్మ నాయకులు నవ్య, శృతి, ఇందు, అనసూర్య, సంధ్య, భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం

**బాల్కొండ, విశాల భారతి** ఇస్కాన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం భీమ్‌గల్ పట్టణంలోని జెబిఎస్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఇస్కాన్ నిజామాబాద్ ద్వారక నగర్ వారు స్వామి వారిని మండపంలో సుందరంగా అలంకరించారు. ఉదయం నుండి భక్తులు స్వామివారికి పూజలు ప్రారంభించారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణలో అక్కడి చేరుకున్నారు. మధ్యాహ్నం నుండి భజన,కీర్తన,నగర సంకీర్తన,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇస్కాన్ సుందర్ రూప్ దాస్ ప్రభు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పల్లకి సేవను జెబిఎన్ గార్డెన్ నుండి సుదర్శన టాకీస్ వరకు భక్తులు హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ ఊరేగించారు. గంగా విద్యానికేతన్ పాఠశాల చిన్నారులు ప్రదర్శించిన కోలాటాలు,సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. నామం నిత్య శ్రీ కృష్ణ ప్రీర్ధర్థ్యం,శ్రీకృష్ణ యొక్క కుంభాభిషేకం,సేవ జులన్,శ్రీకృష్ణ లీలామృత శ్రావణం, చివరగా మహా హారతి భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ భగవాన్ కి ఇచ్చారు.తదనంతరం ఉల్లి, వెల్లుల్లి లేకుండా అన్ని రకాల వంటలతో చప్పన్ బోగ్ భగవంతునికి సమర్పించారు. సుమారుగా 500 మందికి పైగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఇస్కాన్ నామ హఠాప్రచార సుందర్ రూప్ దాస్, శివకుమార్,సనాతన,లక్ష్మీనారాయణ,దత్తాత్రి ,జవ్వాజి శ్రీనివాస్,చంటి నరేష్, బాల మురలీకృష్ణ,పతాని ప్రవీణ్,పురస్తు లింబాద్రి,గోపు రాజు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# కృష్ణా గోపికల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు

**పాలకీడు, విశాలభారతి:** మండల కేంద్రంలో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులను వారి కుటుంబసభ్యులు కృష్ణుడు, గోపికలు వేషధారణ వస్త్రాలతో చూడముచ్చటగా అలంకరించి మురిసిపోయారు.ఆ కృష్ణా భాగవానుడికి ప్రత్యేక పూజలు చేసి ఆయనలోని మంచి గుణాలు చిన్నారులకు ప్రాప్తించాలని కోరుకున్నారు. చిన్ని చిన్ని బాలలు ప్రత్యేక వేషధారణలో వారి అభినయం,నటన పలువురిని ఆకట్టుకుంది.






# ప్రెస్ క్లబ్ పాలకుర్తి అధ్యక్షునిగా దేవోజి

**పాలకుర్తి, విశాల భారతి:** ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ పాలకుర్తి అధ్యక్షునిగా గుగులోతు దేవోజి (నవతెలంగాణ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పాలకుర్తిలో జరిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశంలో ప్రెస్ క్లబ్ పాలకుర్తి నూతన కమిటీని ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ పాలకుర్తి గౌరవ అధ్యక్షుడిగా చిట్యాల యాకయ్య (ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షుడిగా చిదురాల ఎల్లయ్య (మన ప్రగతి), కొండపర్తి విష్ణుమూర్తి (సాక్షి టీవీ), వర్ధమాన శ్రీనివాస్ (టీవీ 5), ప్రధాన కార్యదర్శిగా ఎండి యాకూబ్ పాషా (ఏబీఎన్ ఆంధ్ర జ్యోతి), కోశాధికారిగా జిలకర తిరుమల్ (వెలుగు), సహాయ కార్యదర్శులుగా సలేంద్ర సోమన్న (జనం సాక్షి), బొమ్మగాని ప్రదీప్ గౌడ్ (టీ న్యూస్), కత్తుల యాకయ్య (ప్రజాపక్షం), గౌరవ సలహాదారులుగా బాలగాని రమేష్ గౌడ్ (ప్రజాతంత్ర), రాపోలు రాంబాబు (హెచ్ఎంటీవీ), గుడికందుల నరేష్ (బి ఆర్ కె న్యూస్), గజ్జి రాజు (మహా న్యూస్), మామిండ్ల సోమయ్య (ప్రజా జ్యోతి), దాసరి యాకయ్య (సాక్షి), ఎడవెల్లి సోము (వుదయం) లతోపాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ప్రెస్ క్లబ్ పాలకుర్తి అధ్యక్షుడు గుగులోతు దేవోజి తెలిపారు. ప్రెస్ క్లబ్ పాలకుర్తి ఎన్నికకు సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**భీమదేవరపల్లి విశాలభారతి:** మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకు న్నారు.ఈ సందర్భంగా పలు దేవాలయాల్లో భక్తులతో కిట కిట లు ఆడారు. ప్రత్యేక పూజలను నిర్వహించారు. కొత్తపెల్లి గ్రామంలో సాయి విహార్ వెంచర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.విజేతలకు నగదు బహుమతులు అందించారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ... సాంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మహిళలు గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.




# పల్లవి స్కూల్లో ఎకోఇన్నోవేషన్స్ ఇంటర్‌స్కూల్ పోటీలు

- **పల్లవి స్కూల్ కు అతిధుల అభినందనలు**

**బోడుప్పల్ ,విశాలభారతి:** కీసరలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో ఎకోఇన్నోవేషన్స్ ఇంటర్‌స్కూల్ పోటీ విజయవంతంగా జరిగింది. ఇందులో మొత్తం పది పాఠశాలలు పాల్గొన్నాయి. అందులో గీతాంజలి దేవాశ్రయ్, మెరిడియన్ (ఉప్పల్), రెఖల్‌ఫోర్డ్, సిద్ధార్థ పబ్లిక్ స్కూల్, డీపీఎస్ (మహేంద్ర హిల్స్), శాంతినికేతన్ , సంస్కృతి ది స్కూల్, అక్షర వాగ్దేవి ఇంటర్నేషనల్ స్కూల్, పల్లవి మోడల్ స్కూల్ (బోడుప్పల్), పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ (కీసర) ఉన్నాయి. సుస్థిరత, పర్యావరణ అవగాహనను పెంపొందించడంపై దృష్టి సారించిన ఈ ఈవెంట్‌కు MGNCREలో రూరల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌కు మాజీ డైరెక్టర్, భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్‌ఛార్జ్ చేతన్ చిట్టాల్కర్, లీడర్షిప్ స్కిల్స్, బిహేవియరల్ స్కిల్స్, సేల్స్ కమ్యూనికేషన్ స్పెషలిస్ట్ ట్రైనర్ చిత్రా రమణి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లాంఛనప్రాయంగా ప్రారంభమైంది. ఇక్కడ అతిథులు స్థిరత్వ సూక్ష్మ నైపుణ్యాల గురించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ శ్రీలత చన్నాప్రగడ సభకు స్వాగతం పలికి, రోబోటిక్స్, AI అనేది ఈ కాలానికి, భవిష్యత్తుకు ఎంత అవసరమో తెలియజేశారు. అందువల్లే ఈ ఇంటర్‌స్కూల్ పోటీని నిర్వహించామని తెలిపారు.యువతలో పర్యావరణ స్పృహను పెంపొందించడాన్ని ఈ పోటీ హైలైట్ చేసింది. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి పర్యావరణ సమస్యలకు వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయాలని అతిథులు ప్రోత్సహించారు. తదుపరి తరం పర్యావరణ నాయకులను ప్రోత్సహించడంలో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ నిబద్ధతను ఈ కార్యక్రమం నొక్కి చెప్పిందన్నారు. అలాగే మరింత స్థిరమైన భవిష్యత్తుకు దోహదపడే జ్ఞానం, నైపుణ్యాలను ఈ స్కూల్ కలిగి ఉందని అతిథులు అభినందించారు.



# సేవా మూర్తి మథర్ థెరిస్సా ఆదర్శం

- **ఎమ్మెల్యే శ్రీగణేష్**

**విశాలభారతి,కంటోన్మెంట్ :** మానవ సేవా పరమావదిగా సేవా చేసిన ఘనత మథర్ థెరిస్సా నిలిచారని కాంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ కొనియాడారు. నిస్వార్థం గా సేవా చేసిన ఆమె వేలాది మంది అబగ్యుల జీవితాల్లో వెలుగులు నింపారు.ఈ కార్యక్రమంలో కాంటోన్మెంట్ నియోజకవర్గంకు చెందిన బద్రీనాథ్ యాదవ్, ముప్పిడి మధు, ఆర్డీ నగేష్ యాదవ్ సదానంద్, బాబురావు, నందికంటి రవి తదితరులు పాల్గొన్నారు



## డబుల్ బెడ్ రూమ్‌లను లబ్ధిదారులకు పంపిణీ చెయ్యండి

■ **పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో నిర్లక్ష్యం వదలండి**

**ధర్పల్లి విశాల భారతి:** ధర్పల్లి మండల కేంద్రంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయాడంలో నిర్లక్ష్యం వదలి, పేదలకు అందజేయాలి అని సిపిఐ(ఎం.యల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్.రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం ధర్పల్లిలో ఇండ్లు లేని నిరుపేదలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం.యల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్ సహాయ కార్యదర్శి ఆర్. రమేష్ మాట్లాడుతు.. ప్రభుత్వం నిధులు వెచ్చించి నిర్మాణం పూర్తి అయి పంపిణీకి సిద్ధంగా ఉన్నా లబ్ధిదారులకు ఇవ్వకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఏ పథకాలను కూడా సంపూర్ణంగా పూర్తి చేయలేదు అని అందులో ముఖ్యంగా డబుల్ బెడ్ రూములను ప్రకటించి స్థలం కేటాయించి నిధులు కేటాయించి నిర్మించి కూడా పేదలకు అందించలేదన్నారు. దీనితో పేదల ఎండ నిర్మాణం కల ఎండ మావిగా మారింది అన్నారు. నివాసానికి ఉపయోగకరంగా ఉన్న డబ్బులు బెడ్ రూములను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో అర్హులకు వెంటనే పంపిణీ చేసి పేదవారి ఇంటికల నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ లోనే పంపిణీ చేయకపోతే పేదల ఆక్రమిస్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.యల్) మాస్ లైన్ ఆర్మూర్ డివిజన్, మండల నాయకులు ఆర్. దామోదర్, ఈ. రమేష్, కె .ఆశిష్, విలాస్, సులోచన, సత్యగంగు, నూర్ జహాన్, జమున, షహనాభేగం తదితరులు పాల్గొన్నారు.




## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

■ **టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ**

**తొర్రూరు, విశాలభారతి:** పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి ఉపాధ్యాయ, ఉద్యోగులకు మేలు చేకూర్చాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఏ. మురళీ కృష్ణ తెలిపారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలో టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు కే నాగమల్లయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ..
సిపిఎస్ స్థానంలో ఏకీకృత పెన్షన్ పేరిట కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త పెన్షన్ విధానం ప్రస్తుత సిపిఎస్ విధానానికి మసిపూసి మారేడుకాయ చేయడమేనని, దానిని అంగీకరించేది లేదని స్పష్టం చేశారు. 25 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన ఉద్యోగులకు 50 శాతం పెన్షన్ గ్యారంటీ చేస్తున్నట్లు, సర్వీసులో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు 60 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇస్తామని ప్రకటించినప్పటికీ చందాతో కూడిన పెన్షన్ పథకాన్ని రద్దు చేసే విషయాన్ని ప్రస్తావించకపోవటం పైగా ఐచ్ఛికం అని పేర్కొనటంలోనే అసలు మోసం ఉందన్నారు. ఇవేవీ కాకుండా ఒక్క రూపాయి చందా చెల్లించకుండానే సర్వీసును బట్టి 50 శాతం పెన్షను ఇచ్చే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి బిక్షపతి, మండల ప్రధానకార్యదర్శి రఫీ, నాయకులు బందు నారాయణ , యాకూబ్, రాయలు, యాకయ్య, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.




## ఆదిలాబాద్ ఎమ్మెల్యే శంకర్‌ని సన్మానించిన ఏమాజి

**మంచిర్యాల, విశాల భారతి** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాసన సభా పక్ష ఉపనేత, ఆదిలాబాదు ఎమ్మెల్యే పాయల్ శంకర్ నీ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ శాలువాతో ఘనంగా సన్మానించారు. బిజెపి మంచిర్యాల జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏమాజి జిల్లాకు మొదటి సారిగా వచ్చినందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లారెడ్డి, మాజీ ఎంఎల్ ఏ శ్రీదేవి, మున్నారాజా సిసోడియా, రజనీష్ జైన్, దుర్గం అశోక్, తుల మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణుడి వేషధారణలో పిల్లలు



**పినపాక, విశాలభారతి**: మండల పరిధిలో అన్ని గ్రామాల్లో కృష్ణాష్టమి సంబరాలు జరుపుకున్నారు. హిందూ పురాణాల ప్రకారం, ప్రతి సంవత్సరం శ్రీ కృష్ణ జన్మాష్టమి పండుగను కృష్ణపక్ష అష్టమి తేదీన జరుపుకుంటారు. మండలంలోని అన్నీ గ్రామాలలో కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలు వేసి చూపరులను అలరించారు. మండల కేంద్రంలో ఉన్న అన్ని ఆలయాల వద్ద భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణుని బాలరూపాన్ని అంటే లడ్డు గోపాలుడిని పూజించడం ద్వారా జీవితంలోని దుఃఖాల నుండి విముక్తి లభిస్తుందని, కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. గుడి ప్రాంగణం మొత్తం సంబరాలు చేస్తూ నృత్యాలతో కోలహాల వాతావరణం ఏర్పరిచారు. గ్రామంలోని చిన్న పిల్లలు, పెద్దలు, యువతి, యువకులు కృష్ణాష్టమి సందర్భంగా వీధుల్లో ఉట్టి కట్టి పోటీపడి మరీ ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని జరుపుకున్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పై రాష్ట్ర ప్రభుత్వం సానుకూల వైఖరితో ఉంది

■ **టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్**



**సూర్యాపేట, విశాలభారతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యల పట్ల సానుకూల వైఖరితో వున్నదని కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాయ నాయకులు, టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో పదోన్నతి పొందిన గిరిజన ఉపాధ్యాయులకు నిర్వహించిన ఆత్మీయ సన్మాన మహోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించారని, రాజకీయ పార్టీలతో పాటు టి జాక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించారని గుర్తు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఉపాధ్యాయులకు న్యాయం జరగలేదని, అనేక సమస్యలు పరిష్కారం కాలేదని తెలిపారు. అప్పటి సిఎం కెసిఆర్ తో పలుమార్లు సమస్యలపై కలిసి విన్నవించామని, సమస్యలపై పోరాటం చేశామని అన్నారు. జివో 371 తో పాటు అనేక జివోలు ఉపాధ్యాయుల బదిలీ లకు ఆటంకాలు కలిగించాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత నూతన సిపిఎస్ పెన్షన్ విధానాన్ని బిఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి కేవలం పదినెలల పాలనలో ఉపాధ్యాయులకు నెలనెల మొదటి తారీకున జీతాలు ఇస్తున్నారని, ఉపాధ్యాయులకు బదిలీలతో పాటు ప్రమోషన్లు కల్పించారని, తెలంగాణలో కాంగ్రెస్ పాలనలో పాత పెన్షన్ విధానం అమలు చేయడానికి సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. అనంతరం గిరిజన ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు భానోతు రాము నాయక్ మాట్లాడుతూ.. గిరిజన సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం బలంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. జిల్లాలో బదిలీలు, పదోన్నతులు పొందడంలో సహాయం చేస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా లో పదోన్నతులు పొందిన పలువురు గెజిటెడ్ హెడ్ మాస్టర్ లు, సీనియర్ అసిస్టెంట్ లు, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ లను పూల మాలలు, శాలువాలతో, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర భోగులాల్ నాయక్, సోమ్లు నాయక్, గోవిందు, ఛత్రునాయక్, మోతిలాల్, మణిపాల్, సైదులు నాయక్, సత్యనారాయణ, వస్రాం నాయక్, బాలు నాయక్, సైదా నాయక్, జగ్గు నాయక్, దారాసింగ్, నాగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నూతనకల్, విశాలభారతి:** మండలంలోని మాచినపల్లి గ్రామ ఆవాసం గూగులోతు తండా లోని రైతు గుగులోతు రాములు కి చెందిన లక్ష విలువగల 2 ఆవులు గత కొన్ని రోజుల క్రితం పిడుగుపాటుకు గురై మరణించాయి. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం రైతు కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి, బండారు లింగారెడ్డి, కొంపల్లి మల్లారెడ్డి సూరకంటి చంద్ర రెడ్డి, కట్ల మల్లారెడ్డి, సురుగు రామచంద్రు, బొడ్డుపెల్లి అంజయ్య, పచ్చిపాల వెంకన్న, వల్లమల్ల దయాకర్, రామసాయం అనూప్ రెడ్డి, వెంకన్న తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**మణుగూరు, విశాలభారతి:** కమలాపురం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో సోమవారం శ్రీ కృష్ణాష్టమి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకలతో అంగన్వాడి కేంద్రంలో పండుగ వాతావరణం నెలకొంది. అంగన్వాడి కేంద్రాలకు విచ్చేసే చిన్నారులను చిన్ని కృష్ణుని గోపికల వేషధారణలో అందంగా ముస్తాబ్ చేసి అలంకరించారు. చిన్ని కృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులతో ఉట్టినికొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. కాగా మిగతా అంగన్వాడి కేంద్రాల్లో కూడా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. పిల్లలకు అటుకులు, కొబ్బరి, చేగోడీలు, లడ్డూలు, సీట్లు పంపిణీ చేశారు. చిన్ని కృష్ణుడు, గోపికమ్మల వేషధారణలో ఉన్న తను చిన్నారులను చూసి తల్లిదండ్రులు మురిసిపోయారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు



**వాజేడు, విశాలభారతి:** మండల కేంద్ర పరిధిలోనే వివిధ గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఇండ్ల వద్ద చిన్న పిల్లలకు కృష్ణుడి వేషధారణ మరియు ఆడపిల్లలకు గోపిక వేషధారణలో తయారు చేసి సంబరాలు చేసుకున్నారు. యువకులు శ్రీకృష్ణుడి అవతారంలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో యువతీ,యువకులు రంగులు చల్లుకుంటూ ఆనందంగా అల్లరిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నడిరోడ్డుపైనే లారీలు

■ **నిబంధనలు గాలికి వదిలేస్తున్న లారీ యజమానులు యూనియన్ నాయకులు**

**మణుగూరు, విశాలభారతి:** అది లారీ యార్డ్ అనుకుంటే మీ భ్రమే, అది ప్రధాన రహదారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఏటూరు నాగారం ప్రధాన రహదారిపై అడ్డగోలుగా ఓనర్లు లారీలను నిలుపుదల చేస్తున్నారు. దీంతో వాహనదారులు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పినపాక నియోజకవర్గంలోనే రెవెన్యూ మండలంగా ఉన్న మణుగూరు ప్రాంతానికి నియోజకవర్గం లోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు నిత్యం ప్రయాణాలు సాగిస్తుంటారు. లారీ యజమానులు మణుగూరు సిఎస్పీ కాటా వద్ద బొగ్గు లారీలను రోడ్డుకు ఇరువైపులా నిలుపుదల చేసి రహదారి గుండా ప్రయాణించే మార్గం లేకుండా చేస్తున్నారు. మణుగూరు పోలీస్ శాఖ సింగరేణి, బి టి పి ఎస్ అధికారులతో, లారీ యూనియన్ నాయకులతో చర్చించి ఆగస్టు 15 తారీకు తర్వాత రోడ్డుపై ఎటువంటి లారీలను నిలుపుదల చేయొద్దని లారీలన్నిటిని యార్డులో పార్కింగ్ చేసుకోవాలని చెప్పిన, పోలీస్ శాఖ నిబంధనలను బేఖాతరు చేస్తూ నడిరోడ్డుపైనే లారీలను నిలుపుదల చేసి మెకానిక్ వర్కుల సైతం నిర్వహిస్తున్నారంటే లారీల యజమాన్యులు, యూనియన్ నాయకులు ఏ విధంగా నిబంధనలు పాటిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా మణుగూరు పోలీస్ శాఖ నిబంధనలు బేకాతర చేస్తూ రోడ్డుపై అడ్డగోలుగా లారీల నిలుపుదల చేస్తున్న యజమానులుపై కఠిన చర్యలు తీసుకోవాలని, రోడ్లపై లారీలు నిలుపుదల చేయకుండా చూడాలని వాహనదారులు, ప్రజలు వేడుకుంటున్నారు.




## సర్కార్ బడిలో.. సర్పాల భయం

■ **వణికిపోతున్న విద్యార్థులు**



**భీమదేవరపల్లి విశాల భారతి** మండలంలోని మాణిక్యపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనంలో మొక్కలు ఏపుగా పెరగడంతో పాములు, విష పురుగులు, వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ పరిసరాల్లో సంచరిస్తున్నాయి. దీంతో పిల్లలతో పాటు ఉపాధ్యాయులు జంకుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. పాఠశాలలో ఏర్పాటు చేసిన పల్లె పకృతి వనంలో చెట్లు పెద్దగా పెరగడంతో కుక్కలు సేదతిరుతూ పిల్లల పై దాడులు చేస్తున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు పంపాలంటే భయపడి ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తున్నారు. తద్వారా విద్యార్థులు తగ్గడంతో పాఠశాల మూతపడే అవకాశం ఉందంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో అధికారులకు విన్నవించుకున్న చర్యలు శూన్యమని, ఇప్పటికైనా పల్లె ప్రకృతి వనాన్ని స్కూల్ ఆవరణలో నుండి తరలించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## నిజాలను వెలికితీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

■ **ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవంలో మంత్రి పొంగులేటి**

**కొత్తగూడెం, విశాలభారతి:** జర్నలిస్టులు నిజాలను వెలికి తీయడంలో కీలకపాత్ర పోషిస్తారని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో జెన్ కో కేటాయించిన స్థలంలో శ్యామల గోపాలన్ ఫౌండేషన్ చైర్మన్ సురేష్ రెడ్డి నేతృత్వంలో నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ ను మంత్రి పొంగులేటి స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తల రాసిన జర్నలిస్టులపై కేసులు పెట్టిన చరిత్ర ఉందని, తమ ప్రభుత్వంలో విలేకరులు స్వేచ్ఛగా వార్తలు రాసుకునే వీలుందన్నారు. ఆ ట్యూబులు ఈ ట్యూబులు పేరిట తమ ప్రభుత్వంపై బురద చల్లేవారు ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. తప్పులు ప్రభుత్వం చేసిన ప్రతిపక్షం చేసిన విలేకరులు ధైర్యంగా వార్తలు రాసి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైయస్ హయాంలో హైదరాబాదులో 72 ఎకరాల భూమిలో 1050 మంది విలేకరులకు ఇంటి పట్టాలు ఇచ్చిన గత ప్రభుత్వంలో కోర్టులో విలేకరులకు స్థలాలు ఇచ్చే విధంగా తీర్పు వచ్చినా ప్రభుత్వం ఆ పని చేయలేదన్నారు. తమ ప్రభుత్వంలో త్వరలోనే జవహర్ సొసైటీకి ఈ స్థలాలను భారీ బహిరంగ సభ నిర్వహించి వారి సమక్షంలో అందజేస్తామన్నారు. కొన్ని పింక్ పేపర్లు తమపై వ్యతిరేకంగా వార్తలు రాసిన పట్టించుకోమన్నారు. కార్యక్రమానికి హాజరైన అతిథులను ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో సత్కరించి, మెమొంటోలను అందజేశారు.



## ప్రతీ దుకాణానికి సీసీటివి కెమెరాలు అమర్చాలి

■ **దేవరుప్పల మండల ఎస్సై సృజన్**

**దేవరుప్పుల, విశాల భారతి** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలోని ప్రధానరహదారి చౌరస్తా ప్రాంగణంలో ఉన్న వ్యాపార సంస్థల నిర్వాహకుల వద్దకు వెళ్ళి దొంగతనాల నియంత్రణకు తమ సంస్థల వద్ద సీసీటివి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని దేవరుప్పుల మండల ఎస్సై సృజన్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దేవరుప్పుల మండలంలో రాత్రుళ్లు దొంగతనాలు జరుగుతున్నాయని, అందులో భాగంగానే బట్టల షాపులు ఫర్టిలైజర్ షాపులు, మెడికల్ షాపులు, ఫంక్షన్ హాల్స్, ఇతర వ్యాపార సంస్థల వద్ద షాపు లోపల, బయట రోడ్డు కనిపించే విధంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, మొబైల్ రికార్డు కూడా ఉండాలని, దీని వల్ల అగంతకులు రెక్కీ నిర్వహిస్తే గుర్తించి దొంగలను త్వరగా గుర్తించవచ్చునని, అందుకని దుకాణాల ముందు సీసీటీవీ కెమెరాలను తప్పనిసరిగా అమర్చుకోవాలని, మీ భద్రత, దుకాణాలకు వచ్చే కస్టమర్ల భద్రత చాల ముఖ్యమని, అందువల్ల సీసీటీవీ కెమెరాలను వారం రోజులలో అమర్చుకోవాలని పలు దుకాణాల యజమానులతో పాటు ఫార్మసిస్ట్కు నోటీసులు అందజేశారు. వారి వెంట సిబ్బంది యాకేశ్, గ్రామ కారోబార్ వి.సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



## శ్రావణమాసం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండలం మోతే రాజరాజేశ్వర ఆలయం వద్ద శ్రావణమాసం చివరి సోమవారం కావడంతో గురడి రెడ్డి గాంధీ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణ సోమవారం కావడంతో మహిళలు పెద్ద ఎత్తున ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రావణమాసంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురడి రెడ్డి యూత్ సభ్యులు మాజీ ఎంపీపీ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి


**వేల్పూర్ విశాల భారతి** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన అనంతరం మాఫీ చేయలేదని బిఆర్ఎస్ నాయకులు ఎండగట్టారు. గతంలో చంద్రబాబు నాయుడు మోటార్లు మీటర్లు పెడతామంటే ఆర్మూర్లో ధర్నా చేశామని ఎర్ర జొన్న సమయంలో పైసలు ఇప్పియాలని ధర్నా చేశామని ,బిఆర్ఎస్ హయంలో బిజెపికి వ్యతిరేకంగా పసుపు బోర్డు తేవాలని ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ధర్నా చేసి సాధించామని, ఇప్పుడు 2 లక్షల రుణమాఫీ,రైతుబంధు 7500 తక్షణమే ఇవ్వాలని లేని ఎడల ఆర్మూర్ వరకు కొనసాగిన ధర్నా ఇప్పటికీ అయిపోదని, లక్ష మంది రైతులతో అసెంబ్లీని ముట్టడించి రుణమాఫీ సాధించుకుంటామని రైతుల కోసం బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు రేగుల రాములు, నోముల రవీందర్, ఏలేటి చిన్నారెడ్డి, నాగాధర్ తదితరులు అన్నారు



## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**వేల్పూర్, విశాల భారతి** వేల్పూర్ మండలం పడగల్, పోచంపల్లి, అంక్సాపూర్, పచ్చల నడుకుడా, కూడా వేల్పూర్ తదితర గ్రామాల్లోని కృష్ణాష్టమి వేడుకలను గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామాల్లోని యువకులు ఉట్టి కొట్టడానికి ఉత్సాహం చూపించారు. గ్రామాల్లో ఉట్టిని కట్టి దానిని సాధించిన వ్యక్తికి తగిన బహుమానం అందులో ఉంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల్లో సందడిగా కొనసాగింది.

## కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలు



**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామివారికి గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించారు. పురోహితులు స్వామి వారికి ప్రాతక పంచ అభిషేకం, డోలోత్సవం, రాత్రివేళ స్వామివారి జననం విశేషాలను గ్రామస్తులకు తెలియ పరచే కార్యక్రమం ఉంటుందని అన్నారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మాట్లాడుతూ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇవాళ అనగా మంగళవారం ఉట్టి కొట్టే కార్యక్రమం ఉంటుందని సభ్యులు తెలిపారు. ఆలయానికి భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండలం పోచంపల్లి గ్రామంలో మాడవేడి శ్రీనివాస్ అనే వ్యక్తి అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స చేసుకున్నందున ఆయనకు బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి 45 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించారు. ఇట్టి చెక్కును గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోజు రాజేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోజూర్ రాజేశ్వర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందజేశారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- ఎడ్మ సత్యంకు ఆనంద్ కుమార్ సవాల్



**కల్వకుర్తి, విశాల భారతి** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ను కల్వకుర్తి మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ హెచ్చరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆనంద్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఎమ్మెల్యే పై స్థాయిని మరిచి ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని నోటిని అదుపులో పెట్టుకొని మాట్లాడాలని చెప్పారు. 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ ఐదు సంవత్సరాలు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కల్వకుర్తికి చేసిది ఏమీ లేదని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు మంజూరు చేసిన 15,000 కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో సిసి రోడ్లు మురుగు కాలువలు లాంటి మౌలిక వసతులు కల్పించిన ఘనత కసిరెడ్డి కే చెందుతుందని అన్నారు. కల్వకుర్తికి మున్సిపల్ చైర్మన్ గా ఐదు సంవత్సరాల కాలంలో ఎటువంటి సత్యం చేసింది ఏమీ లేదని ఆనంద్ కుమార్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 5 గ్యారంటీలో ఇప్పటికే మూడు గ్యారెంటీలు అమలుపరిచి పేద ప్రజలకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. కల్వకుర్తిలో ఏ వార్డులో నుంచి అయినా ఎన్నో సత్యం పోటీ చేసి తనపై గెలుపొందితే తాను శాశ్వతంగా రాజకీయాలు వదిలేస్తానని ఒకవేళ సత్యం ఓడిపోతే రాజకీయాలు వదిలేయాలని ఆనంద్ కుమార్ సవాల్ విసిరారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు బాలు నాయక్, గోరటి శ్రీనివాసులు, లక్ష్మి, రవి, ఏజాజ్ ఖాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కూలిన పాఠశాల ప్రహరీ గోడ

**వేల్పూర్ విశాల భారతి** వేల్పూర్ మండలం అమీనాపూర్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయింది. పాఠశాల ప్రహరీ గోడ కూలినందున విద్యార్థులకు అసౌకర్యంగా ఉందని విషసర్పాలు పాఠశాలలకు వెళ్లే ప్రమాదం ఉందని గ్రామస్తులు తెలిపారు. కూలిపోయిన గోడను పరిశీలించి సంబంధిత అధికారులు ప్రహరీ గోడను పునర్నిర్మాణం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. త్వరితగతిన ఇట్టి నిర్మాణాన్ని పూర్తి చేయాలని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తెలిపారు

## 16ఏండ్లు.. 34సార్లు.. ఆదర్శంగా నిలుస్తున్న హెడ్ కానిస్టేబుల్

- అత్యవసర సమయంలో రక్తదానం



**సూర్యాపేట, విశాల భారతి** 16ఏండ్ల కాలంలో 34సార్లు అత్యవసర సమయంలో రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను నిలిపి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు సూర్యాపేటకు చెందిన హెడ్ కానిస్టేబుల్ పాలెల్లి రమేష్. రక్తం కావాల్సిన వారికి అందుబాటులో ఉంటూ అత్యవసర సమయాల్లో రక్తదానం చేస్తూ తన వంతు సమాజ సేవ చేస్తున్నారు రమేష్. కరోన సమయంలో ఒకే ఏడాదిలో నాలుగు సార్లు రక్తదానం చేయగా రక్త కొరత లేకుండా సోషల్ మీడియాలో అన్ని రకాల గ్రూప్ లకు చెందిన వివిధ వర్గాలకు చెందిన వారితో గ్రూప్ ఏర్పటూ చేసి రక్తదానం చేసేందుకు నిత్యం అందుబాటులో ఉండే విదంగా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విదంగా ప్రతి సంవత్సరం అనాథ పిల్లలకు ఉచిత నోట్ బుక్స్ అందిస్తూన్నారు. అంతేకాకుండా ఇంటింటికి తిరిగి పాత బట్టలను సేకరించి అనాథ ఆశ్రమంలో ఉన్న వారికి అందించి తన దౌతృత్వాన్ని చాటుకుంటున్నారు. ఖాళీ సమయాల్లో వంట చేస్తూ వచ్చిన ఆదాయంతో చదువుకోలేని పేద పిల్లలను చదివిస్తూ సేవ గుణాన్ని చాటుకుంటున్నారు. అవయవ దానంపై ప్రజలలో అవగాహన కల్పిస్తూ అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చేలా తన వంతు కృషి చేస్తున్నారు. హైదరాబాద్ కు చెందిన జీవన్ ధర్ సంస్థకు తన మరణాంతరం అవయవాలను దోనెట్ చేసేందుకు అగ్రిమెంట్ సైతం అందించారు రమేష్.




## మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

- కల్వకుర్తి ముస్లీం జేఏసీ

**కల్వకుర్తి, విశాల భారతి** మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని కల్వకుర్తి ముస్లీం జేఏసీ సభ్యులు పేర్కొన్నారు. మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంతానికి చెందిన రామగిరి మహారాజ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా సోమవారం కల్వకుర్తి పట్టణంలో ముస్లీం జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో పాతబస్తీ నుండి పోలీస్ స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రామగిరి మహారాజ్ పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ మహారాష్ట్ర రాష్ట్రంలోని నాసిక్ ప్రాంత రామగిరి మహారాజ్ అనే పూజారి మహమ్మద్ ప్రవక్త కుటుంబ సభ్యుల పట్ల అవమానకర తప్పుడు వ్యాఖ్యలను చేయడం సరైన పద్ధతి కాదని అన్నారు. రామగిరి మహారాజ్ మాటలు మతవిద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని మండిపడ్డారు. ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు వల్ల దేశంలో మత విద్వేషాలు జరిగే ప్రమాదం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ముస్లీం సమాజానికి రామగిరి మహారాజ్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఏజాస్, తహేర్అలీ, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సత్తార్, ముస్లీం జేఏసీ నాయకులు పప్పు, మసూద్, ఖాదర్, విక్కి, సోఫి, ఖాదర్, సలాం, సోఫీ, ఖుద్దుస్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ సీఎంను కలిసిన దివాకర్ గౌడ్

**కల్వకుర్తి, విశాలభారతి** ఏపీ సీఎం చంద్రబాబును యువ నాయకుడు దివాకర్ గౌడ్ సోమవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో 4వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.



## బిఆర్ఎస్ కార్యకర్తకు అండగా ఉప్పల వెంకటేష్

**కల్వకుర్తి విశాల భారతి** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన ఉప్పల వెంకటేష్ అనుచరుడు, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పెరుమాళ్ళ కృష్ణ బైక్ పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడి గాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ వెంటనే ఫోన్ ద్వారా పెరుమాళ్ళ కృష్ణతో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తక్షణ సాయంగా రూ. 10 వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం, బిఆర్ఎస్వీ కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రామకృష్ణ, శేఖర్ గౌడ్, బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు, గణేష్, పాండు, రాజు తదితరులు ఉన్నారు.



## తల్లి నేత్రాలకు మరో జన్మ

**తొర్రూరు, విశాలభారతి:** కంటి చూపు నోచుకోకుండా చీకట్లో బ్రతుకుతున్న వారికి తమ తల్లి నేత్రాలతో వెలుగులు నింపాలని ఆ కుమారుడు భావించాడు. మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన భవిరిశెట్టి భారతి అనారోగ్యంతో ఈనెల 16న మృతి చెందింది. తల్లి నేత్రాలను దానం చేస్తే చూపు లేని వారికి సాయం చేసినట్లు అవుతుందని చెప్పి తండ్రి భవిరిశెట్టి సేనాపతిని కుమారుడు మహేందర్ ఒప్పించాడు. దానికి లయన్స్ క్లబ్ ఆఫ్ సేవాతరుణి సహకారం తోడైంది. నేత్రదానంపై కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకొని సదాశయ ఫౌండేషన్ లింగమూర్తి తో మాట్లాడగా వారు నేత్ర నిపుణులను చింతలపల్లికి రప్పించారు. వారు గ్రామానికి వచ్చి మహిళ నేత్రాలను సేకరించి భద్రపరిచారు.ఈ సందర్భంగా సోమవారం మండలంలోని చింతలపల్లి గ్రామంలో సేవా తరుణి అధ్యక్షురాలు మాధవ పెద్ది వాణి ఆధ్వర్యంలో సీ డబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి మహిళా కుటుంబ సభ్యులను సత్కరించారు. నేత్ర దానానికి సంబంధించిన పత్రాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.



## దోమల మందు పిచికారి చేయించిన అధికారులు

**నూతనకల్, విశాలభారతి:** మండల కేంద్రంలోని సోమవారం గ్రామంలో వీధివీధి తిరుగు కుంటూ దోమల మందు ను స్ప్రే చేయడం జరిగిందని కారోబార్ శంబయ్య అన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత అధికారుల ఆదేశానుసారం గ్రామంలో దోమల మందును స్ప్రే చేయడం జరుగుతుందని దీంతో గ్రామాల్లో దోమల నివారణ పూర్తి స్థాయిలో నివారిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.